


ఆదివారం 8-2-2026 | పేజీలు : 10




2లో

మానవ పంచానికి దిక్కుసూచి మహిళ!



2లో

ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యానికి

# పటిష్ట చర్యలు





మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా 11న పబ్లిక్ హాలిడే.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య




2లో

# నిర్భయంగా ఓటు వేయండి.. మీ భద్రత మా బాధ్యత

తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

నర్సాపూర్‌లో పోలీసుల కవాతు



## ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా. వనం లత వెంకటేష్

మెదక్ టౌన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి వార్డు అభివృద్ధి తన దేయమని తనకు ఒక అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా నని10 వ వార్డు వనం లత స్పష్టం చేశారు. శని వారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వనం లత మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారం చూపుతానని, మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఇంటింటి ప్రచారంలో మహమ్మద్ మోహిత్ పాషా, వెంకటేష్, పాపయ్య, రాజు, పాల్గొన్నారు

## మానవ పంచానికి దిక్కు సూచి మహిళ!

**ఉచిత రొమ్ముక్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరం.**

**మార్ధి సర్పంచ్. యన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి.**

కల్హ ర్. 7.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి స్త్రీలకు మాత్రమే సమయం: సమయం ఉ 10.00 నుండీ సా 4.00 వరకు గ్రామపంచాయతీ ఆఫీస్ వేదిక మార్ధి మండలం : కల్హ ర్. సంగారెడ్డి, తెలంగాణ. రొమ్ము క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన ముఖ్య అతిథి నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ మనదేశంలో చాలావరకు పలు రకం లక్కీ ఇన్ సర్ లను విముక్తి చేసే పలు రకాల సంస్థలు ముందు ఉన్నాయని సకాలంలో గుర్తించి వాటిని సరియైన సమయంలో చికిత్స పొందడం వలన నిర్మిలించవచ్చని తెలిపారు అలాగే

**మీకు స్క్రీనింగ్ ఎందుకు అవసరం?**

రొమ్ము క్యాన్సర్ రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక భారతీయ మహిళ రొమ్ము క్యాన్సర్ కి గురిఅవుతున్నట్టు సమాచారం.ముందుగా గుర్తించిన రొమ్ము క్యాన్సర్కు చికిత్స చేయడం సులభం మరియు మనుగడకు మెరుగైన అవకాశం ఉంటుంది.

రొమ్ము క్యాన్సర్ పరీక్ష వల్ల చూడటానికి వీలులేని చిన్న కణితలను కూడా కనిపెట్టవచ్చును.రొమ్ము క్యాన్సర్ ప్రారంభంలో కనుగొనబడితే, మాస్టెక్టమీ (రొమ్ము తొలగింపు) అవసరం లేదు. ముఖ్యఅతిథిగా వచ్చిన శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి తెలిపారు.రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ అర్హత:18 సంవత్సరాలు పైబడి ఉన్న మహిళలు మాత్రమే రొమ్ము పరీక్షకు అర్హులు.ఆరోగ్య భాగస్వాములుఏ ఐ.జీ. హాస్పిటల్స్రూసి బ్రెస్ట్ యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్యొక్క ఒక చొరవడాక్టర్ ప్రజ్ఞా చిగురుపతి కన్సల్టెంట్ బ్రెస్ట్ ఆంకాలజిస్ట్ ట ఆంకోప్లాస్టిక్ సర్జన్ ఎంస్,. (ఎడిన్బర్గ్), ఎం. సీ. హెజ్. ఆంకోప్లాస్టిక్ బ్రెస్ట్ సర్జరీ (యూక్) బ్రెస్ట్ ఆంకాలజీలో ఫెలోషిప్ (టాటా మెమోరియల్ హాస్పిటల్) బ్రెస్ట్ రీకన్స్ట్రక్టివ్ సర్జరీ (ఖఖ)లో ఫెలోషిప్ రొమ్ము క్యాన్సర్ శిబిరాన్ని స్థానిక మార్ధి సర్పంచ్ రవీందర్ రెడ్డి. ఉప సర్పంచ్ శ్యామల శివయ్య. చిరంజీవి జితేందర్ రెడ్డి.. నర్సింహారెడ్డి. సంగమేశ్వర్ రెడ్డి.. స్థానిక గ్రామ ప్రజలు యువకులు స్వచ్ఛంద సేవకులు బ్రహ్మోత్సవాన్సర్ గుర్తించడానికి వచ్చిన డాక్టర్ బృందాలు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు వేయండి.. మీ భద్రత మా బాధ్యత



## తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ నర్సాపూర్‌లో పోలీసుల కవాతు

నర్సాపూర్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) ఎన్నికల వేళ ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దు.. శాంతిభద్రతల పరిరక్షణలో మేము ముందుంటాం.. మీరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి” అని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ భరోసా ఇచ్చారు. శనివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో పోలీసులు భారీ ఎత్తున 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. డీఎస్పీ నరేందర్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పోలీసు దళాలను ముందుండి నడిపించారు.

## ప్రధాన వీధుల్లో కవాతు

పట్టణంలోని ప్రధాన కూడలి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రతి వీధి గుండా సాగింది. స్థానిక పోలీసులు సమన్వయంతో అడుగులు వేస్తుంటే పట్టణమంతా ఖాకీల పహారాలో ఉన్నట్లు కనిపించింది. ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు, అసాంఘిక శక్తులకు హెచ్చరికగా ఈ కవాతును నిర్వహించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

## శాంతిభద్రతలే లక్ష్యం.!

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. ఎవరైనా ఓటర్లను భయపెట్టినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి, వివిధ మండలాల ఎస్సైలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యానికి పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

చేగుంట,మెదక్ (ప్రజాజ్యోతి) 07 ఫిబ్రవరి: ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం చేగుంట రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణం భాగంగా తాత్కాలికంగా వాహనదారుల కొరకు రహదారిని చేగుంట తహసిల్దార్,చేగుంట ఎస్సై తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట- వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓబీ) పనులు నడుస్తున్నాయని ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. తాత్కాలిక రోడ్డు వారం రోజుల్లో పూర్తవుతున్న తరుణంలో ట్రయల్ రన్ నిర్వహించి ప్రజల సురక్షిత రవాణా పునరుద్ధరించే దిశగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట తహసిల్దార్ ఎస్ హెచ్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా 11న పబ్లిక్ హాలిడే..

సంగారెడ్డి, ఫిబ్రవరి 07 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్‌లు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు



## ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి పాలెంకర్ పద్మ

జహీరాబాద్, ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ జహీరాబాద్, పట్టణ పురపాలక ఎన్నికల భాగంగా శనివారం నాడు కాంతి రెడ్డి, హమాలి కాలనీలో 24వ వార్డు బీజేపీ అభ్యర్థి పాలెంకర్ పద్మ ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. పట్టణ ప్రజల్లో బిజెపి పై విశ్వాసం రోజు రోజుకు పెరుగుతుందని పాలెంకర్ సంతోష్ కు అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. తన తల్లిని అయినా పాలెంకర్ పద్మక్క ఆమె ప్రజలను కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను గమనించి ఓటు వేయ మని కోరుతూ, గెలిస్తే వార్డు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి అని ఆకర్షించారు. అలాగే కాలనీలో రోడ్లు, వృద్ధు లకు వృద్ధాప్య పింఛన్లు, ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాలోని వాసులు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికి వెళ్లి 24 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పాలెం పద్మ కు కమలం పువ్వు గుర్తుకు ఓటు భారీ మెజార్టీతో గెలిపియ గలరని ఓటర్లతో ఆకట్టుకున్నారు.

## పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడానికే ప్రభుత్వ సబ్సిడీ -మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి

అందోలు, ఫిబ్రవరి07, (ప్రజాజ్యోతి): పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించడం కోసమే ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను, ఎరువులను పంపిణీ చేస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందోలు నియోజకవర్గం పరిధిలోని మేడికుంద గ్రామంలో శనగ, జొన్న విత్తనాలు తీసుకొని పంట సాగుచేసిన రైతులకు సస్య రక్షణ మందులు సబ్సిడీ పై, జీవ ఎరువులు అయిన పిఎస్ బి, ట్రైకోడెర్మా విరిడి మందులను శనివారం రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా పప్పు ధాన్యాలు మరియు ఆహార ధాన్యాల సాగును ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు, సస్యరక్షణ మందులు, జీవ ఎరువులను అందిస్తుందని అన్నారు. జొన్న, శనగ పంటల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి, ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని గురించి సూచిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు, మాజీ ఎంపీటీసీ శంకరప్ప, గ్రామ రైతులు, ఏఇవో కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య కేంద్రాల హబ్ గా అందోల్-జోగిపేట మున్సిపాలిటీ

- అందోల్-జోగిపేట మున్సిపాలిటీ లో మంత్రి ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీ తో గెలిపించాలి

- పుర ఓటర్లతో కార్నర్ మీటింగ్ సందర్భంగా మంత్రి దామోదర

అందోలు, ఫిబ్రవరి07, (ప్రజాజ్యోతి): విద్యా, వైద్య కేంద్రాల హబ్ గా అందోలు-జోగిపేట మున్సిపాలిటీని తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. అందుల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో శనివారం మంత్రి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలో మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా మహిళలు మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. పుర ఓటర్లను, పార్టీ కార్యకర్తలను కలుస్తూ వార్డుల్లో ఉన్న సమస్యలపై వచ్చిన వినతులపై వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ మీటింగ్ లలో మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. అధిక శాతం మహిళలు ఉపాధి కల్పన గురించి మంత్రిని కోరగా దీనిపై మంత్రి స్పందిస్తూ.. మీరు ఒక ఆలోచనతో ముందుకు వస్తే అందుకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందించే బాధ్యత తనదన్నారు. మహిళా సంఘాల నాయకుల



కోరిక మేరకు వ్యాపారం నిర్వహణకు ఓ భవనం నిర్మింపజేస్తామన్నారు. ఆ భవనంలో మహిళలు గ్రూపులుగా ఏర్పడి తాము ఎంచుకున్న రంగంలో వ్యాపార లావాదేవీలు నిర్వహించవచ్చు అన్నారు. మహిళలు పట్టణ ప్రజలు చెప్పిన సమస్యలను ఎంతో ఓపికతో విన్న మంత్రి త్వరలో సమస్యలు లేని మున్సిపాలిటీగా అందోల్-జోగిపేట అవతరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఈ ప్రాంత బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ ని విద్య, వైద్య కేంద్రాల హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత ఆడబిడ్డలు ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా మన ప్రాంతంలోనే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

మంత్రి రాకతో పార్టీ క్యాడర్లో పెరిగిన జోష్



అందోల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అందోల్ జోగిపేట. మున్సిపాలిటీ పాలకవర్గం కోసం జరుగుతున్న ఎన్నికల్లో ప్రచారానికై మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. స్వయంగా వార్డుల్లో తిరుగుతూ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరుతూ పట్టణంలో కలియ తిరిగారు. చైర్మన్ పీఠం దక్కించుకునే దిశగా మంత్రి దామోదర పార్టీ ముఖ్యులతో, నాయకులతో, అభ్యర్థులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రచారం సందర్భంగా వార్డుల్లో తిరుగుతున్నప్పుడు పట్టణ ప్రజలు ఏదైనా సమస్యను ప్రస్తావిస్తే దాని పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ ప్రచారం సాగించారు. పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. స్వయంగా మంత్రి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి రావడంతో పార్టీ క్యాడర్లో జోష్ పెరిగింది. ప్రచారం సందర్భంగా మంత్రి వెంట కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి గురువు దీవెన జన్మ జన్మలో మర్చిపోలేనిది గుబ్బపు మచ్చేందర్

నారాయణఖేడ్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) తల్లి గురువు దీవెనలు జన్మ జన్మలో మర్చిపోలేని తీపి జ్ఞాపకాలని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బపు మచ్చేందర్ తెలిపారు. మాలమంచివారి మాతృ వందనం, గురు వందనం కార్యక్రమాలు నిర్వహించాలన్నది మంచి ఉద్దేశం అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్లో మోహన్ జోషి,గురుపంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మాలమంచి మాతృ వందనం,గురు



వందనం గురువులకు, మాతృమూర్తులకు గౌరవ వందనం అన్నారు. కార్యక్రమంలోజి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీశ్రీశ్రీ మధవానంద సరస్వతి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. మాతృ - గురు సేవల గొప్పతనాన్ని ఈ కార్యక్రమం చాటిందని, సమాజంలో విలువలు నిలబెట్టేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రు నాయక్, సీతారాం తండా మాజీ సర్పంచ్ రాజు,మాజీ సర్పంచ్ పుండ్లిక్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, సంగారెడ్డి విఠల్ రావు, శ్రీకాంత్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో జోరు పెంచిన ఖాజా సోహెల్ మోహినొద్దీన్



మెదక్ టౌన్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 7 తనను ఈ సారి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని 25వ వార్డులో అభ్యర్థి ఖాజా సోహెల్ మోహినొద్దీన్ ముమ్మరం ప్రచారాన్ని చేశారు.శనివారం ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో ఇంటింటి ప్రచారం చేసుకుంటూ ఓటర్లను ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.కాలనీల్లో సమావేశాలు, యువతతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తూ ప్రజలకు తన కార్యాచరణను వివరిస్తున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు. ప్రచారంలో బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.



## మెదక్ గడ్డ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ జెండా ఎగురాలి

మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 07: ఇందిరమ్మ రాజ్యంలోనే పల్లెలు పట్టణాలు బాగుచేయాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 5,7,10,27 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు.5 వ వార్డు అభ్యర్థి రాగి అశోక్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అశోక్ ను శాలువా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోలేదన్నారు. మెదక్ పట్టణం అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు మ్యాదం బాలకృష్ణ, బోస్,రాగి చక్రపాణి, పాల్గొన్నారు.

### ఎయిర్ కండిషన్' గుర్తుకే ఓటేద్దాం 13వ వార్డు అభ్యర్థి ఫరిదా బేగం జావీద్ ను గెలిపించి అభివృద్ధికి చోటిద్దాం



నారాయణఖేడ్ ఎయిర్ కండిషన్' గుర్తుకే ఓటే ద్దాం 13వ వార్డు అభ్యర్థి మున్సిపాలిటీ ఫరిదా బేగం జావీద్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని కాలనీ ఓటర్లు కోరుకుంటున్నారు. మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఫరిదా బేగం జావీద్ ఇంటింటి ప్రచారంలో అపూర్వమైన ఉత్సాహంతో ముందుకు సాగుతూ ప్రజల హృదయాలను గెలుచుకుం టున్నారు. ప్రతి గడపను ,ప్రతి కుటుంబాన్ని ఆత్మీయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుం టూ,వాటికి శాశ్వత పరిష్కారాలు అందిస్తామని హామీ ఇస్తుండటంతో ఆమెకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది.ఇంటింటి ప్రచారంలో భాగంగా ఫరిదా బేగం జావీద్ మాట్లాడుతూ.... స్థానికంగా అందుబాటులో ఉంటూ ఎ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదల,మెరుగైన రహదారులు,వీధి దీపాల ఏర్పాటు,మహిళలు--యువత సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.13వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ఆశయమని ఆమె తెలిపారు.ప్రజల సమస్యలపై లోతైన అవగాహన, సేవాభావంతో కూడిన నాయకత్వమే తన బలమని చెబుతూ"13వ వార్డు అభివృద్ధి జరగాలంటే 'ఎయిర్ కండిషన్' గుర్తుకే మన ఓటు" అంటూ ఓటర్లను ఆకట్టుకునేలా పిలుపునిస్తున్నారు. మా గెలుపు కాలనీ అభివృద్ధి కోసమే నాని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ విద్య అందుతుంది

### ప్రిన్సిపాల్ తుకారం



అల్లాదుర్గం ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. కార్పొరేట్ కళాశాలకు దీటుగా అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శనివారం ప్రత్యేక గుర్తింపు కార్డులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు. సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక యూనిఫాం సైతం అందించామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని, ప్రత్యేక ల్యాబ్ మెటీరియల్స్ తో ప్రాక్టికల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో విద్యార్థులకు చూపిస్తూ చదువు నేర్పించడం జరుగుతుందని, రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ఒత్తిడి లేకుండా యోగ, ధ్యానం లను విద్యార్థుల తో చేయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఐడి కార్డులను త్రిబుల్ ఐటీ నుండి వచ్చిన కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ దత్తుచే డిజైన్ చేయించడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, రవీందర్, నర్సింహారెడ్డి, శివకుమార్, ప్రవంతి ,శంకర్, ప్రవీణ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## చండీ హవనం సంపూర్ణం

### నేడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





సంగారెడ్డి , ఫిబ్రవరి 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట 3 0 వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 2 నుండి నిర్వహించబడుతున్నటువంటి వివిధ ధార్మిక కార్యక్రమంలో భాగంగా శనివారం విశేషంగా చండీ హవనము పూర్ణాహుతితో సంపూర్ణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురువర్యులు ష.బ్ర.108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి కరకమలములచే పూర్ణాహుతి యజ్ఞపురుష డికి అందజేయడం జరిగింది. గురువర్యులు మాట్లాడుతూ విశేషంగా ఆశ్రమ ప్రాంగణంలో నిత్య చండీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ చండీ హవనం నిర్వహించడం వలన శత్రుభాధలు గ్రహ పీడ దోషములు కుటుంబంలో కలహాలు ఇవన్నీ కూడా దూరం అవుతాయని అదేవిధంగా విద్య ఉద్యోగము వ్యాపార అభివృద్ధి ఆయురారోగ్యాలు సమృద్ధిగా జగన్మాత అందజేస్తుంది కనుక లోక కళ్యాణం కొరకు అందరు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ఈ చండీ హవనం నిర్వహించినట్లు అన్నారు. అదేవిధంగా విశేషంగా ఫిబ్రవరి 8న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఉంటుంది అర్చక పురోహితులు మడివాలయ స్వామి, జంగం మహేష్ స్వామి, ఓంకార్ స్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 10వ వార్డులో జోరుగా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజాముద్దీన్



జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో 10వ వార్డులో శుక్రవారం నాడు గాంధీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్.ఉజ్వల రెడ్డి, మహమ్మద్ మోబిన్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజాముద్దీన్ మాజీ నాయకులు ఆధ్వర్యంలో ఓట్లను అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,సన్న బియ్యం, రేషన్ కార్డులు పంపిణీ, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, సన్న వడ్లు కి 500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో ప్రత్యేక పథకాల అమలు ,మహిళలకు ఇందిరమ్మ చీరలు, ఉద్యోగాల భర్తీ తదితర పథకాలను వివరిస్తూ తనని గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. పదవ వార్డ్, ఎస్సీ ఇంచార్జ్ ప్యార్ల దశరథ్, కడమంచి శివకుమార్, కోమారి మోహన్, కార్యకర్తలు కడమంచి ఉదయ్, కడమంచి ఆర్ లాలు, గోపాల్, మదీనం సాయన్న, కల్లెం పరుశురాం, ఎండి ఆమీర్, ఎండి గౌస్, ఎండి రహీం, ఎండి ఖదీర్, బి లక్ష్మయ్య, కల్లెం శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ అభ్యర్థిని బలపరచండి ఇంటింటి ప్రచారం జోరు

నారాయణఖేడ్ జనవరి 7 (ప్రజా జ్యోతి)నారాయణఖేడ్ మున్సిపల్ లో ఒకటో వార్డ్ అభ్యర్థిగా బిబస్వపురం లక్ష్మి విట్టల్ ని ఆదరించి గెలిపించాలని బిమున్సిపల్ సమస్యల పైన నిరంతరం శ్రమిస్తాం అని సిపిఐ జిల్లా సహ కార్యదర్శి ఎన్ ఆనంద్‌బితెలిపారు. నారాయణఖేడ్ మున్సిపల్ ఒకటో వార్డు నుండి పోటీ చేస్తున్న అభ్యర్థికి ఒకటో వార్డు ఓటర్స్ మహాసేనులు అభ్యర్థికి ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ సందర్భంగా ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది. ఎర్ర జెండా పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కష్టజీవుల కార్మికుల కోసం వందేళ్లుగా ఎర్రజెండా పాటు పడిందన్నారు. ఎర్రజెండా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తరుణంలో శనివారం నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బసవపురం లక్ష్మీ విటల్ కి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తిచేశారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి విట్టల్ అన్నారు. తాను పనిచేసుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పిస్తున్న వ్యక్తి అన్నారు.ఈరోజు ఎర్రజెండా పార్టీ అవకాశం తో మున్సిపల్ లో పోటీ చేయడానికి సిద్ధపడ్డారు. వార్డు సభ్యులందరూ వార్డు ఓటర్లందరూ వారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి బసవపురం లక్ష్మీ విట్టల్, సిపిఐ నాయకులు చిరంజీవి,అశోక్, సతీష్, లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 24 వ వార్డు అభ్యర్థి అంకం చంద్రకళ రవి ని గెలిపించండి

### మెదక్ ఎన్నికల ప్రచారం లో పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: 24 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అంకం. చంద్రకళకు మద్దతుగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థి అంకం చంద్రకళ రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచారంలో ఆకిరెడ్డి కృష్ణ రెడ్డి, మహిళలు తదితరులు ఉన్నారు



# పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పీ.ఓ, ఏపీఓల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ పాండు



సంగారెడ్డి,ఫిబ్రవరి 07 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే శనివారం రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు పీ.ఓ, ఏ.పీ.ఓలకు కీలక సూచనలు చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చు కోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకో వాలన్నారు. పి.ఓలు, ఏపీవోలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. శిక్షణ తరగతులలో పీ.ఓలు, ఏ.పీ.ఓలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికలు జరగనున్న అన్ని మున్సిపాలిటీలలో శనివారం పి ఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారని, ఈ శిక్షణ తరగతులకు 1298 మంది పి ఓ లు, ఏ పీ ఓ లు హాజరైనట్లు ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారి రామాచారి తెలిపారు.

# 12న దేశవ్యాప్త సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి

### కోట్ల మంది కార్మికుల నెత్తురు తాగుతున్న పెట్టుబడిదారులకు బీజేపీ ప్రభుత్వం దాసోహం కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్రం కుట్ర



జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్)దేశంలోని కోటాను కోట్ల మంది కార్మికుల ప్రయోజనాలను కాదని కేవలం గుప్పెడు మంది పెట్టుబడిదారుల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో మళ్ళీ బానిస వ్యవస్థలోకి కార్మికులను నెట్టే ప్రయత్నం చేస్తున్నదని, అందులో భాగమే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని, వీటిని ఉపసంహరించు కోవాలని సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కార్మికులు సమ్మెలో పాల్గొనాలనీ ఈరోజు మహీంద్రా అండ్ మహీంద్రా వద్ద కాంట్రాక్ట్ కార్మికుల తో గేట్ మీటింగ్లో మహిపాల్ పిలుపునిచ్చారు. మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతి రేక విధానాలు పూర్తి పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికుల కు వ్యతిరేకంగా ఉన్నాయని కార్మిక వర్గాన్ని పూర్తిగా బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు లేబర్ కోడ్స్ తీసుకు రావడం దారుణమని అన్నారు. కార్మిక వ్యతి రేక లేబర్ కోడ్లతో కార్మికులకు కనీస వేతనం లేకుండా చేసారని, వేజ్ కోడ్ లో కనీస వేతనం 178 రూపాయల్ని నిర్ణయించడం ఈ ప్రభుత్వానికి తగదని, ఈ నిర్ణయం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, కార్మికులకు ఎంతో కొంత ఉపయోగపడే కార్మిక చట్టాలలో కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగ పడే కనీస చట్టాలను కూడా రద్దుచేసి కార్మికుల నడ్డి విరిచిందని, తెచ్చిన లేబర్ కోడ్లలో ఫిక్స్డ్ టర్మ్ కార్మికులకు కూడా కనీస వేతనాలు లేకుండా ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లాంటి కనీస సౌకర్యాలు లేకుండా అమలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెతో కేంద్ర ప్రభుత్వా నికి కనువిప్పు కలిగేలా కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహీంద్రా ఒ మహీంద్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి నరేష్ సిఐటియు జిల్లా నాయకుడు కృష్ణ యూనియన్ నాయకులు కిరణ్, శ్రీకాంత్ బాలరాజ్ భార్గవ్ కోటీశ్వర్ రెడ్డి సాయి గౌడ్ పులేందర్ పాల్గొన్నారు.

## 26 వ వార్డు అభ్యర్థి గా మ్యాదరి దీపక్ ను గెలిపించండి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ టౌన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 7 మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు మెదక్ పట్టణంలోని 26 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మ్యాదరి దీపక్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి 26 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మ్యాదరి దీపక్ కుమార్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఒక్క అవకాశం ఇస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటనని పేర్కొన్నారు. ప్రచారం లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.







## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ ఫిబ్రవరి7 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించరు. మున్సిపల్ ఎన్నికల్లో నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 8వ వార్డు మన్సూపూర్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగరాజు కారు గుర్తుకు ఓటు వేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని కోరరు. అనంతరం మాట్లాడుతూ.... నాగరాజు మా గ్రామానికి చెందినవాడని, ఆయనకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మీకు కానుకగా ఇస్తామని తెలిపారు.

## అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాం

## జహీరాబాద్ అభివృద్ధికి బాటలు వేద్దాం

## మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్**



జహీరాబాద్,ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి న్యూస్) మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 02వ వార్డు అభ్యర్థి మస్రత్ సానియా - మహమ్మద్ ఖదీర్ అహ్మద్ కి మద్దతుగా ఆనంద్ నగర్ మరియు మహీంద్ర కాలోనిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రివర్యులు డా.ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు డా॥చంద్రశేఖర్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల బి.ఆర్.స్ హయాంలో ఎటు వంటి అభివృద్ధికి 02 వ వార్డు నోచుకోలేదు. మన ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల వ్యవధిలోనే ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు లాంటి అనేక సంక్షేమా పథకాలను అమలు చేస్తూ వస్తుంది కావున ఈలాంటి ప్రభుత్వాన్నే మనం ఇప్పుడు వస్తున్నా మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పరచిన 02 వ వార్డు అభ్యర్థి మస్రత్ సానియా - మహమ్మద్ ఖదీర్ అహ్మద్ ని గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు..

# శాశ్వత బస్ స్టేషన్ కోసం పరిశీలన

## ఏడుపాయల టేకుల గడ్డను సందర్శించిన ఈ డి కుశ్రుశఖాన్



కొల్చారం( ప్రజాజ్యోతి) పిబ్రవరి 07: తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు అమ్మవారి దర్శనార్థం విచ్చేసి ప్రయాణికుల సౌకర్యార్థం సందర్భంగా శనివారం ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుశ్రుశఖాన్, మెదక్ రీజినలు మేనేజర్ విజయ భాస్కర్ తొ కలిసి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం టేకులగడ్డ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ జిల్లాల నుంచి జంట నగరాలు హైదరాబాద్ నుండి విచ్చేసి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బస్సులు నిలిపే ప్రయాణ ప్రాంగణాన్ని సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించా మన్నారు. భక్తులకు, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అయన వెంట డిప్యూటీ సిపిఎం, ఒరిజినల్ డిప్యూటీ ఆర్ ఎం ఓ కృష్ణమూర్తి, డిప్యూటీ రీజినల్ ఎండి వి రావు, ఈడి ఆఫీస్ డిప్యూటీ సిపిఎం శ్రీనివాసరావు, మెదక్ డిపో మేనే సురేఖ పాల్గొని టేకులగడ్డ ఎక్స్ రోడ్డు మరియు జాతర బస్ స్టేషన్ ను జరుగుతున్నటువంటి పనులను పరిశీలించారు. టేకుల గడ్డ ఎక్స్ రోడ్లు శాశ్వత బస్ స్టేషన్ కోసం పరిశీలన చేసినట్టు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

**కాంగ్రెస్కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దు.**
**ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి.**
**మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి.**



మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 07: కాంగ్రెస్కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 24,31,26, 27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం. చంద్రకళ, (ఆర్కే)రామగిరి. శ్రీనివాస్, మ్యాదరి దీపక్ కుమార్,అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్, బండి పూజ నరేష్ , ఆరేళ్ళగాయత్రి మల్లికార్జున్ గౌడ్, నింగమైల. కిరణ్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేసినట్టు చెప్పారు. కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. మెదక్ పట్టణంలో అభివృద్ధి పడక వేసిందని,మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. రెండేళ్లుగా ఒక అభివృద్ధి పని జరగలేదని చెప్పారు. ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన కల్హే ర్ సర్పంచ్ కోడి గంగారాం..



కల్హే ర్. 7.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భాగంగా ఈరోజు స్థానిక సర్పంచ్ మరియు ఉప సర్పంచ్. వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో నూతన ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్థానిక లబ్ధిదారుడు గడ్డమీద రఘు. మరియు తదితరులు పాల్గొన్నారు

## 31 వార్డు అభ్యర్థి ఆర్కే శ్రీనివాస్ ను గెలిపించండి

మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 07: మెదక్ పట్టణంలోని 31 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి (ఆర్కే) రామగిరి శ్రీనివాస్ కు మద్దతుగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రామగిరి. శ్రీనివాస్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ చారి.**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి గడ్డపోతారు మున్సిపాలిటీ 15వ వార్డు కిష్టయిపల్లి లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ చారి,ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలు వెంటనే తీరుస్తానని ఓటర్లకు భరోసాను కల్పిస్తున్నారు, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తను చేసే సేవా కార్యక్రమాలు గెలిపిస్తాయని శ్రీనివాస్ చారి ధీమా వ్యక్తం చేశారు.

## చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను గెలిపించండి

## 19 వార్డు అభ్యర్థి గంట సంపత్



మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: చేయి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీ తొ గెలిపించాలని 19 వార్డు అభ్యర్థి గంట సంపత్ కోరారు. శనివారం వార్డులో మహిళలు, యువకులు, పెద్దలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తొ వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పథకాల అమలు తీరు ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చర్చి మహాదేవలయానికి కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని తెలుపుతూ ఓటర్ల ను అభ్యర్థి స్తున్నారు. ప్రచారం లో జాయ్ ముర్రే,సునీల్, నో బెల్సన్, పద్మారావు, విల్సన్, ప్రభు చరణ్, ప్రభాకర్, జానీ, ప్రభోద్, రాజు ఏ సంపత్ తదితరులు ఉన్నారు.

## 30 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అఫ్జల్ ప్రచారం



మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: తనకు ఒక సారి అవకాశం ఇచ్చి కుర్చీ గుర్తుకు ఓటేసి గెలిపించాలని 30వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అఫ్జల్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం నాడు వార్డులో యువకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అఫ్జల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎంతోమంది అమలు కాని హామీలు ఇచ్చి ఓటు వేయించు కుంటారని అది ఎవరు నమ్మ కూడద న్నారు వార్డులోని ఉంటూ ప్రతి సమస్యపై స్పందిస్తానని అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలు ఒకసారి ఆలోచించి తనకు అవకాశం కల్పించినట్ల యితే వార్డు అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అఫ్జల్ తెలిపారు. ప్రచారం లో మహమ్మద్ రఫీ,మహమ్మద్ యూసుఫ్ అలీ, నవిద్, కృష్ణ, అజీమ్, పాజిల్, ఆరిఫ్, అఖిల్, అదిల్, నరేష్, రాజు తదితరులు ఉన్నారు.

# 19 వార్డు అభ్యర్థి గొల్లబోయిన సునీల్‌ను గెలిపించండి

## ఇంటింటా ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్సి శేరి సుభాష్ రెడ్డి, కంటారెడ్డి తిరుపతి రెడ్డి, బట్టి జగపతి



మెదక్ టౌన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 07 : రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని మాజీ ఎమ్మెల్సి శేరి సుభాష్ రెడ్డి, కంటారెడ్డి తిరుపతి రెడ్డి,బట్టి జగపతి లు ఆరోపించారు. శనివారం నాడు 19 వార్డు అభ్యర్థి గొల్లబోయిన సునీల్ గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అమలు కానీ హామీలు ఇచ్చి గద్దె నెక్కిన ప్రభుత్వం 6 గ్యారంటీ లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. వార్డులో ఇంటింటా ముమ్మర ప్రచారం చేస్తు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. సునీల్ గెలిపిస్తే రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనను కారు గుర్తుపై ఓటేసి గెలిపించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను అభ్యర్థి సునీల్ కోరారు.ప్రచారంలో మదూరి చందు ,కొండా ఉదయ్ కుమార్, నరహరి, వేవేక్, పాషా, జల్లారాజు, దారరాజు తదితరులు ఉన్నారు.

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

## పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం!

### విద్యుత్ ప్రైవేట్ చేసే చట్టాన్ని రద్దు చేయాలి

### 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం -2025, విబి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎన్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు స్థానిక కార్యాలయం లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం తీసుకు వస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంగారెడ్డి జిల్లా కార్మికవర్గంతో పాటు రైతులు, కూలిలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.జిల్లా లోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ,ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు.అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు.వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు, కూలీలు, కార్మికుల సమస్యల పై ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంగం నాయకులు యస్.మల్లారెడ్డి,వ్యాకస నాయకులు చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి మైలారం అనిత భీమా

## ఖాజీపల్లి 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి మైలారం అనిత భీమా



పటాన్‌చెరు, ప్రజాజ్యోతి: గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజీపల్లి 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మైలారం అనిత భీమా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి వార్డు సమస్యలు తెలుసుకుంటూ, గెలుపొందిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఆమెకు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతుంది. గ్రామంలో ఉదయం నుంచే కార్యకర్తలతో కలిసి పర్యటిస్తున్న అనిత భీమా, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి కొరత, వీధిదీపాల సమస్య, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ప్రాధాన్యంగా గుర్తిస్తున్నారు. "ఎన్నికల్లో గెలిస్తే ముందుగా వార్డు అభివృద్ధిపై దృష్టి సారిస్తానని. ప్రజల సమస్యలే నా సమస్యలు" అంటూ ఆమె ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు. మహిళలు, యువతతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా పలుచోట్ల చిన్న సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల నుంచి వచ్చిన సూచనలను స్వీకరిస్తూ న్నారు, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. "స్వార్థం లేకుండా సేవ చేయడమే నా లక్ష్యం. అధికారంలోకి వచ్చిన తర్వాత అందుబాటులో ఉంటాను" అని అనిత భీమా తెలిపారు. అభ్యర్థి ప్రచారానికి స్థానిక మహిళలు, యువకులు,ఆసక్తి చూపుతున్నారని కార్యకర్తలు చెబుతున్నారు. ప్రతీ ఇంటి వద్ద ఆగి సమస్యలు విని, వెంటనే పరిష్కార మార్గాలను సూచించడం ప్రజలను ఆకట్టుకుంటోందని వారు పేర్కొన్నారు. గతంలో పట్టించుకోని సమస్యలను ఈసారి తప్పకుండా పరిష్కరించాలనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోందని తెలిపారు.ఖాజీపల్లి 8వ వార్డులో అభివృద్ధి, పారదర్శకత, అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్న ఈ సమయంలో, మైలారం అనిత భీమా ప్రచారం వేగంగా కొనసాగుతోంది. ఎన్నికల రోజు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె మరోసారి విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.



## శ్రీశైల మల్లన్న సన్నిధికి ఇరుముడులతో శివ స్వాములు

అందోలు, ఫిబ్రవరి07, (ప్రజాజ్యోతి): అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో శనివారం శివ స్వాముల ఇరుముడి పూజ ఘనంగా జరిగింది. గ్రామంలోని ఈశ్వరాలయంలో శివ స్వాములు సన్నిధి ఏర్పాటు చేసుకుని గత మండలం రోజులుగా ఉదయ సంధ్యా వేళల్లో పూజలు నిర్వహించారు. మండల దీక్ష ముగించుకొని శ్రీశైల మల్లన్న సన్నిధికి ఇరుముడులతో శివస్వాములు శనివారం బయలుదేరారు. ఇరుముడి ప్రవీణ్ ముదిరాజ్ భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భిక్ష ఏర్పాటు చేసిన ప్రవీణ్ ముదిరాజ్ ను శివ స్వాములు శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. శివమాల ఎంతో విశిష్టమైనదని మండలం రోజుల పాటు నిష్ఠతో దీక్ష చేయడం ద్వారా వ్యక్తుల జీవనశైలిలో వచ్చే మార్పులతోపాటు, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా తోడుగా ఉంటాయని అన్నారు. ఇరుముడులతో స్వాములు చేపట్టబోయే శ్రీశైలం యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



అందోలు, ఫిబ్రవరి07, (ప్రజా జ్యోతి): అందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీనా సునీల్ కుమార్ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో వార్డులో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వార్డు ఓటర్లను స్వయంగా కలుస్తూ మీ ఓటు నాకే వేయాలని కోరుతున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దానన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు. అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మంత్రి దామోదర చేపడుతున్న అభివృద్ధికి పట్టణ ప్రజలు ఓటు వేయాలని కోరారు. శనివారం వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మీనా సునీల్ కుమార్ అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి ప్రజల అభివృద్ధి పార్టీ



**మోడీ భారతీయుల రక్షణ కవచం,,, ఆడపిల్ల పుడితే 51,000 ఆడపిల్ల పెళ్లికి 51 000,,,,, కోటమ్మ విగ్రహ పునర్ ప్రతిష్ఠ పెద్దమ్మ గుడికి పహరి గోడ,,,, గోల్పర్తి ప్రజలకు ఏడో వాడు బిజెపి అభ్యర్థి వరాలు,,,,,**

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7 రామన్నపేట మున్సిపల్ పరిధిలోని గోల్పర్తి కోటమ్మ గుడి వద్ద బిజెపి ఎన్నికల సభలో బిజెపి ముఖ్య అతిథి మౌనిక సుంకర ప్రముఖ న్యాయవాది బిజెపి నాయకురాలు ప్రత్యేక ఆకర్షణగా గోల్పర్తి ప్రజలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశభక్తి కలిగి ఉండి బిజెపి అభివృద్ధి రక్షణ పేద ప్రజలకు చౌక ధరలకు అనేక వస్తువులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు బిజెపి అభివృద్ధితోనే రైతులకు కిసాన్ యోజన ప్రజలకు ఉచిత భీమా అందిస్తుందని ఆమె అన్నారు బిజెపికి ఓటు వేస్తే అనేక సౌకర్యాలు కలగడమే కాకుండా ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని ఆమె అన్నారు రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గోల్పర్తి ప్రజలు ఏకంగా కమలం పువ్వుకు ఓటేసి 7 వార్డ్ బిజెపి అభ్యర్థి అనంతలక్ష్మి రమణను గెలిపించాలని ఆమె కోరారు ఏడో వాడు బిజెపి అభ్యర్థి అనంతలక్ష్మి మాట్లాడుతూ గోల్పర్తి ఏడో వార్డులో అనేక వరాలను ప్రకటించారు ఏడవాల్లో పుట్టిన ఆడపిల్లకు 51000 ఆడపెళ్లి పెళ్లికి 51000 ఉచిత మినరల్ వాటర్ కోటమ్మ విగ్రహ పునప్రతిష్ఠ పెద్దమ్మ గుడికి పారి గోడ నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఎల్లప్పుడు కూడా మీకు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు నియోజకవర్గం బిజెపి నాయకుడు పంజా విజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఏడో వార్డ్ బూత్ కమిటీ మరియు బిజెపి ఇన్చార్జ్ కుమ్మరి శ్రీకాంత్ మాజీ ఉపసర్పంచ్ బీజేపీ నాయకుడు హరిబాబు రెడ్డి అక్కనపల్లి సర్పంచ్ బక్కన్న గారి యాదగిరి గోల్పర్తి బిజెపి బీజేవైఎం కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కొండను సావిత్రి సురేందర్ గౌడ్ గెలిపించండి

మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని 11,12,13 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్,అనీస్ ఫాతిమా ఇందాద్,చెదల్ సంధ్య నవీన్ కుమార్ తరుపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## తనయుడు నవీన్ గెలుపు కోసం తండ్రి సంతోష్ ప్రచారం అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం



మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: మెదక్ మున్సిపల్ లోని 20 వార్డు అభ్యర్థి బొద్దుల నవీన్ కుటుంబ సభ్యులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు . శనివారం నాడు మహిళలతో భారీ ర్యాలీగా బయలుదేరి ఇంటింట ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి తనని గెలిపించాలని ఓటర్ల ను కోరారు.మెదక్ పట్టణ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.తనయుని గెలుపు కోసం తండ్రి బొద్దుల సంతోష్ యువకులు మహిళలతో కలిసి ఓటర్ల ను అభ్యర్థిస్తు ప్రచారం చేశారు.ప్రచారం లో కొల్చారం మండలం నాయకులు సర్పంచ్ అరిగే విజయ్, ఉప సర్పంచ్ చిట్కూల్ సురేష్,పాడేపు వెంకట్, సుధాకర్, మల్లేష్, ప్రసాద్, బాల్ రాజ్, ఆంజనేయులు, రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ వైస్ చైర్మన్ రాగి జన్మదిన వేడుకలు

మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 07: మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.శనివారం రాత్రి నాయకులు సంఘ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. రాగి అశోక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి కేకు తినిపించారు. ఈ వేడుకలలో 6 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొడకంటి హారిత నర్సింగ్ రావు, దుర్గ రాజ్ గౌడ్, సంతోష్, యువకులు తదితరులు ఉన్నారు.



# 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నర్సాపూర్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం నర్సాపూర్‌లోని ఆటో యూనియన్ అడ్డా వద్ద సమ్మె గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి.ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తూ, ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక భద్రతా చట్టం, ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు డ్రైవర్ మరణిస్తే 10 లక్షల పరిహారంతో పాటు నెలకు రూ. 9,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి. బిజెపి ప్రభుత్వం విద్యుత్, విత్తన చట్టాల సవరణలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు ఖదీర్, మల్లేశం, శ్యాంరావు, ఇమ్రాన్, ముస్తఫా, అంజగౌడ్, ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు.